# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## జాతీయ వార్తలు

తేదీ: 03-11-2025 సమయం : రాత్రి 8 గం. 30 ని.లు

## ముఖ్యాంశాలు

- ఉత్తరప్రదేశ్ సమగ్ర అభివృద్ధిని సాధిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.
- శాస్త్ర, సాంకేతిక రంగాలలో అవకాశాలు కల్పించేందుకు లక్ష కోట్ల రూపాయలతో ఆర్‌డీఐ నిధిని ప్రారంభించినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.
- భారతదేశాన్ని ప్రపంచ సెమీకాన్ హబ్‌గా రూపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.
- తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలో ఈరోజు జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మరణించారు.
- దేశవ్యాప్తంగా ఈ నెల 7వ తేదీన 550కి పైగా జిల్లాలలో 1400 హాకీ టోర్నమెంట్లను నిర్వహిస్తున్నట్లు కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు.

==================

ఉత్తరాఖండ్ పవిత్ర భూమి అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఆధ్యాత్మికత నిండిన ఆ నేల ఎంతో మంది ఋషులకు నిలయంగా ఉందని తెలిపారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర శాసనసభ ప్రత్యేక సమావేశంలో ద్రౌపది ముర్ము ఈ రోజు పాల్గొని ప్రసంగించారు. భారత సైన్యంలో చేరి సేవ చేయడానికి, మాతృ భూమిని రక్షించడానికి రాష్ట్ర యువత ఎంతో ఉత్సాహాన్ని చూపిస్తున్నారని రాష్ట్రపతి కొనియాడారు. దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని బలోపేతం చేయడానికి ఉత్తరాఖండ్‌కు చెందిన అనేక మంది ప్రజా ప్రతినిధులు గణనీయమైన కృషి చేశారని గుర్తు చేశారు. సమగ్ర అభివృద్ధి కోసం చేసిన ప్రయత్నాల ఫలితంగా రాష్ట్రంలో మానవ అభివృద్ధి సూచికలో గణనీయమైన మెరుగుదల కనిపిస్తోందని రాష్ట్రపతి చెప్పారు. పెరుగుతున్న అక్షరాస్యత రేటు పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ... రాష్ట్రంలో మహిళా విద్య మరింతగా విస్తరించిందన్నారు. మాతృ శిశు మరణాల రేటు తగ్గిందని, ఆరోగ్య సేవలను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని ద్రౌపది ముర్ము పేర్కొంటూ...

(వాయిస్ 30 సెకన్లు)

==================

దేశంలో శాస్త్ర, సాంకేతిక రంగాలలో సరికొత్త అవకాశాలు కల్పించేందుకు లక్ష కోట్ల రూపాయలతో పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల పథకం (RDI) నిధిని ప్రారంభించినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ నిధితో శాస్త్ర, సాంకేతిక సామర్థ్యాలను మరింతగా బలోపేతం చేస్తామని తెలిపారు. ఢిల్లీలోని భారత్ మండపంలో ఎమర్జింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ కాంక్లేవ్ (ESTIC) 2025ను ప్రధానమంత్రి ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఆధునిక ఆవిష్కరణల వ్యవస్థను నిర్మించేందుకు `ఈజ్ ఆఫ్ డూయింగ్ రీసెర్చ్`కు ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా వివరించారు. నైతిక, మానవ-కేంద్రీకృత కృత్రిమ మేధస్సు (ఏఐ)ని రూపొందించే విషయంలో భారత్ కీలక పాత్ర పోషిస్తున్నదని తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గానికి ఏఐని అందుబాటులోకి తెచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తోందని నరేంద్ర మోదీ పేర్కొంటూ...

(వాయిస్ 30 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = =

మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలని ఉప రాష్ట్రపతి సి పి రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. కేరళలోని కొల్లాంలో ఫాతిమా మాతా నేషనల్ కళాశాల వజ్రోత్సవ వేడుకలను ఈరోజు ప్రారంభించిన అనంతరం ఉపరాష్ట్రపతి ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణ పాటించాలని, అన్ని విషయాల్లో స్వీయ నియంత్రణ అవసరమన్నారు. స్వేచ్ఛను ఎట్టి పరిస్థితులలోనూ దుర్వినియోగం చేయవద్దని హితవు పలికారు. దేశ విద్యా రంగాన్ని రూపొందించడంలో కేరళ కీలక పాత్ర పోషించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

= = = = = = = = = = = = = = = = = =

తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఈరోజు ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మరణించారు. మరో 20 మందికి పైగా గాయపడ్డారు. ఆర్టీసీ బస్సును ఎదురుగా వచ్చిన కంకర టిప్పర్ అతివేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి పరిహారం ప్రకటించింది. ఇక ఈ రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి మరణించిన ప్రతి ఒక్కరికి రెండు లక్షల రూపాయల నష్టపరిహారం ప్రకటించారు.

విరామం

= = = = = = = = = = = = = = = = = =

భారతదేశాన్ని ప్రపంచ సెమీకాన్ హబ్‌గా రూపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. గుజరాత్ ప్రధాన సెమీకండక్టర్ డిస్ప్లే ఫ్యాబ్రికేషన్ ప్రాజెక్టుల పురోగతిని అంచనా వేయడానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తో కలిసి కేంద్రమంత్రి గాంధీనగర్ లో ఈ రోజు నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ... భారతదేశం మొట్టమొదటి సెమీకండక్టర్ చిప్ ని ఆవిష్కరించే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ఈ రంగానికి చెందిన పరిశ్రమల భాగస్వాములకు మద్దతు ఇవ్వడానికి ఉమ్మడి ప్రభుత్వాలు అందుబాటులో ఉండాలని అశ్విని వైష్ణవ్ పేర్కొంటూ...

(వాయిస్ 24 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = =

ఆఫ్ఘనిస్తాన్‌లోని బాల్ఖ్, సమన్‌గన్ బాగ్లాన్ ప్రావిన్సులలో సంభవించిన భూకంపం కారణంగా జరిగిన ప్రాణనష్టం పట్ల భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి మౌల్వి అమీర్ ఖాన్ ముత్తాకితో మాట్లాడి సంతాపాన్ని తెలియజేసినట్లు సామాజిక మాధ్యమం ద్వారా చేసిన పోస్టులో ఆయన వెల్లడించారు. భారత్ - ఆఫ్ఘనిస్తాన్ ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై కూడా తాము చర్చించామని కేంద్రమంత్రి ప్రస్తావించారు. భూకంప బాధితుల కోసం భారతదేశం తరఫున సహాయ సామాగ్రిని అందజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ప్రజలు, ప్రజల సంబంధాలు బలోపేతం అవుతున్నాయని జై శంకర్ వెల్లడించారు.

= = = = = = = = = = = = = = = = = =

దేశవ్యాప్తంగా ఈ నెల 7వ తేదీన 550 జిల్లాల్లో 1,400కి పైగా హాకీ టోర్నమెంట్లు నిర్వహించనున్నట్లు కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖా మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ తెలిపారు. అదే రోజున హాకీ వందేళ్ళ వేడుకలను నిర్వహించనున్నట్లు న్యూఢిల్లీలో ఈ రోజు పాత్రికేయులకు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా యువ ఆటగాళ్లను ఈ క్రీడలో పాల్గొనేలా ప్రోత్సహించడం, క్రీడల గురించి విస్తృత అవగాహన కల్పించడం, దేశ క్రీడా సంస్కృతిని బలోపేతం చేయడం వంటివి లక్ష్యాలుగా పేర్కొన్నారు. యువత హాకీ క్రీడ పట్ల ఆసక్తిని పెంకుకోవాలని, మంచి భవిష్యత్‌ను రూపొందించుకోవాలన్న ఆశయంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని మన్సుఖ్ మాండవీయ తెలిపారు.

= = = = = = = = = = = = = = = = = =

టెలికమ్యూనికేషన్ శాఖ 4వ జాతీయ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ (DLC) ప్రచారాన్ని న్యూఢిల్లీలో ఈ రోజు ప్రారంభించింది. పెన్షనర్లకు జీవన ప్రమాణ పత్రం యాప్ ఉపయోగించే విషయంలో అవగాహన పెంచడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే ఆధార్ ఆధారిత ఫేస్ అథెంటికేషన్ సాంకేతికత వాడకాన్ని తెలియచెప్పడం ఈ ప్రచారం లక్ష్యం. దీని ద్వారా పెన్షనర్లు బయోమెట్రిక్ పరికరాల అవసరం లేకుండా తమ జీవిత ధృవీకరణ పత్రాలను సౌకర్యవంతంగా సమర్పించే వెసులుబాటు ఉంది. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలోని రెండు వేలకు పైగా సబ్-డివిజనల్ ప్రధాన కార్యాలయాలలో ఈ ప్రచారం ద్వారా అవగాహన కల్పిస్తారు. ఈ ప్రచారం ఈ నెలాఖరుతో ముగుస్తుందని అధికార వర్గాలు తెలిపాయి.

= = = = = = = = = = = = = = = = = =

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈరోజు స్వల్ప లాభాలతో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 83,939 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై... చివరికి 39 పాయింట్ల లాభంతో 83,978 వద్ద ముగిసింది. నిఫ్టీ 41 పాయింట్ల లాభంతో 25,763 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 88 రూపాయల 77 పైసలుగా ఉంది.

= = = = = = = = = = = = = = = = = =

రాబోయే రెండు మూడు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, గుజరాత్, మరాఠ్వాడ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది.

= = = = = = = = = = = = = = = = = =
= = = = = = = = = = = = = = = = = =